# Talking about One's Native Place

- సొంత ఊరు గురించి వివరించడం...

"Native place" లేదా "hometown" అనే పదాలకి సొంత ఊరు అని అర్థం. సొంత ఊరు చెప్పటానికి "My native place/ hometown is Guntur" అని చెప్పొచ్చు. "Guntur is my native place/ hometown" అని కూడా చెప్పొచ్చు.

**Error while telling about which place is one's native place:**
My native place was Guntur. **(wrong)**
My native place is Guntur. **(correct)**

**Reason:** సొంత ఊరు అనేది ఎప్పటికి అదే ఉంటుంది కాబట్టి "is" ని వాడాలి "was" ని వాడకూడదు.

- ఏ ఊరికి చెందిన వాళ్లమో చెప్పడం...

"Belong" లేదా "hail from" అనే పదానికి 'చెందిన' అని అర్థం. ఏ ఊరికి చెందిన వాళ్లమో చెప్పడానికి "I belong to Nellore"లేదా "I hail from Nellore" అని చెప్పొచ్చు. దీనికి బదులుగా "I come from Nellore" అని కూడా చెప్పొచ్చు.

**Error while telling about to which place one belongs to:**
I belongs to Nellore. **(wrong)**
I belong to Nellore. **(correct)**

**Reason:** "I" అనేది first person కాబట్టి దాన్ని తర్వాత వాడే verb కి "s" చేర్చకూడదు.

- సొంతూరు గ్రామమా, పట్టణమా వివరించడం..

"Village" అంటే గ్రామం. కుగ్రామాన్ని "hamlet" అంటారు. "Town" అంటే పట్టణం. మన ఊరు ఒక గ్రామం లేదా కుగ్రామం లేదా పట్టణం అని చెప్పడానికి "My native place is a village/ hamlet/ town" అని చెప్పొచ్చు.

**Error while telling about one's native place:**
My native place is village. **(wrong)**
My native place is a village. **(correct)**

**Reason:** "village" అనేది noun కాబట్టి దానికి ముందు article "a" ని వాడాలి.

- సొంత ఊరు ఎక్కడ ఉందో చెప్పడం...

ఊరు ఎక్కడ ఉందో చెప్పడానికి "located" అనే పదానికి వాడవచ్చు. "My native place is located in Guntur district" అని చెప్పొచ్చు. మా ఊరు ఏ ఊరికి దగ్గరగా ఉందో చెప్పడానికి "My native place is near Guntur" అనొచ్చు.

**Error while telling about where one's native place is located:**
My native place is near to Guntur. **(wrong)**

My native place is near Guntur. **(correct)**

**Reason:** దానికి దగ్గరగా ఉంది అని చెప్పేటప్పుడు "near" అనే పదాన్ని మాత్రమే వాడాలి, దానికి తర్వాత "to" ని వాడకూడదు.

- ఒక చోటు నుంచి సొంతూరు ఎంత దూరంలో ఉందో చెప్పడం...

మన ఊరు ఒక చోటు నుంచి ఎంత దూరంలో ఉందో కచ్చితంగా తెలిస్తే "My native place is 200 kms from Hyderabad" అని చెప్పొచ్చు. ఒకవేళ కచ్చితంగా తెలియకపోతే, దాదాపుగా ఇంత దూరమని చెప్పడానికి "My native place is around/approximately/ nearly 200 kms from Hyderabad" అని చెప్పొచ్చు. "around, approximately, nearly, about" అనే పదాలకు దాదాపుగా అని అర్థం.

**Error while telling about how far one's native place is:**

My native place is 200kms for Hyderabad. **(wrong)**

My native place is 200kms from Hyderabad. **(correct)**

- సొంత ఊరు దూరంగా లేదా దగ్గర్లో ఉంది అని చెప్పడం...

మా ఊరు దూరంగా ఉందని చెప్పడానికి "My native place is far away from here" అని చెప్పొచ్చు. మా ఊరు దగ్గర్లోనే ఉందని చెప్పడానికి "My native place is near by" అని చెప్పొచ్చు.

**Error while telling about whether one's native place is far away or near by:**

My native place is nearby from here. **(wrong)**

My native place is nearby. **(correct)**

**Reason:** ఒక చోటు దగ్గర్లోనే ఉందని చెప్పడానికి "near by" అనే పదాన్ని వాడాలి. దేనికి దగ్గర్లో ఉందో చెప్పడానికి "near" అనే పదాన్ని వాడాలి.

- ఊరిలో వాతావరణం గురించి...

"Hot" అంటే వేడిగా, "cold" అంటే చల్లగా, "humid" అంటే తేమగా, "sultry" అంటే ఉక్కపోతగా అని అర్థం. ఊరిలో వాతావరణం ఎలా ఉంటుందో దానికి అనుకూలంగా పదాన్ని వాడాలి "The climate there is hot/ cold/ humid/ sultry" అని చెప్పొచ్చు.

**Error while telling about the climate of one's native place:**

The weather there is hot **(wrong)**

The climate there is hot. **(correct)**

**Reason:** "climate" అనేది ఒక ప్రాంతంలో ఉన్న వాతావరణం. "Weather" అనేది ప్రత్యేకంగా ఒక రోజు వాతావరణం.

- ఊరిలో చూడదగిన ప్రదేశాల గురించి...

"Sight- seeing places" అంటే చూడదగిన ప్రదేశాలని అర్థం. మా సొంత ఊరిలో చాలా చూడదగిన ప్రదేశాలున్నాయని చెప్పడానికి "There are many sight- seeing places in my native place" అని చెప్పొచ్చు.

**Error while telling about one's father's occupation:**

There are more sight- seeing places in my native place. **(wrong)**

There are many sight- seeing places in my native place. **(correct)**

**Reason:** చాలా అని చెప్పడానికి "many" అనే పదాన్ని వాడాలి. "more" అనే పదాన్ని దేనికైనా చాలా అని పోల్చి చెప్పేటప్పుడే వాడాలి.

- ఊరు పచ్చగా ఉంటుందని చెప్పడానికి

"Greenery" అనే పదానికి పచ్చదనం అని అర్థం. "Pastures" అంటే కూడా పచ్చిగడ్డి ఉన్న ప్రదేశమని అర్థం. "My native place has a lot of pastures".

**Error while telling about one's father's job:**

My native place has a lot of greeneries. **(wrong)**

My native place has a lot of greenery. **(correct)**

**Reason:** "Greenery" అనే పదాన్ని బహువచనంగా "greeneries" అని వాడకూడదు.

- ఊరిలో ప్రసిద్ధ విద్యాసంస్థలున్నాయని చెప్పడం...

"Famous" లేదా "reputed" లేదా "well known" అనే పదాలకి ప్రసిద్ధమైన అని అర్థం. మా ఊరిలో చాలా ప్రసిద్ధమైన విద్యాలయాలున్నాయని చెప్పడానికి "Many reputed educational institutions are located in my native place" అని చెప్పొచ్చు.

Many education institutions are located in my native place. **(wrong)**

Many educational institutions are located in my native place. **(correct)**

**Reason:**"education" అనేది noun. Institutions అనేది కూడా noun. Educational అనేది adjective. ఇలాంటి institution అని వివరించడానికి educatio-nal అనే adjective ని వాడాలి.

- ఊరు దేనికి ప్రసిద్ధో చెప్పడం...

"My native place is famous for silk sarees" అని చెప్పొచ్చు. "Famous" అనే పదానికి బదులుగా "well known" అనే పదాన్ని కూడా వాడొచ్చు.

My native place is famous in silk sarees. **(wrong)**

My native place is famous for silk sarees. **(correct)**

**Reason:** ఒక ఊరు దేనికి ప్రసిద్ధో చెప్పేటప్పుడు "famous" అనే పదానికి తర్వాత "for" అనే పదాన్ని వాడాలి.

• ఊర్లో మాట్లాడే భాష గురించి...

"People there talk Telugu" అని చెప్పొచ్చు. వారు ఎక్కువగా ఒక భాషనే మాట్లాడతారని చెప్పడానికి "Most of the people there talk Telugu".

**Error while telling about which langua-ge the people in one's native place talk:**
Peoples there talk Telugu. **(wrong)**
People there talk Telugu. **(correct)**

**Reason:** "people" అనే పదం బహువచనం దానికి "s" చేర్చకూడదు.

• ఊరిలో అన్ని సౌకర్యాలున్నాయని చెప్పడం.

"Basic amenities" అనే పదానికి మౌలిక సదుపాయాలని అర్థం. "Facilities" అనే పదానికి సౌకర్యాలని అర్థం. మా సొంత ఊరిలో అన్ని సౌకర్యాలున్నాయని చెప్పడానికి "My native place has all facilities" అని చెప్పొచ్చు.

**Error while telling about whether one's native place has all facilities:**
My native place have all facilities. **(wrong)**
My native place has all facilities. **(correct)**

**Reason:** Native place అనేది ఏకవచనం కాబట్టి "has" ని వాడాలి "have" ని వాడకూడదు.

• మా తల్లిదండ్రులు ఊరిలోనే నివసిస్తున్నారని చెప్పడం

"Live" అనే పదానికి నివసించడం అని అర్థం. "Stay" అనే పదానికి ఒక చోటులో తాత్కాలికంగా ఉండడమని అర్థం. మా తల్లిదండ్రులు సొంత ఊరిలో ఉన్నారని చెప్పడానికి "My parents live there" అని చెప్పొచ్చు.

**Error while telling about where one's parents live:**
My parents are live there. **(wrong)**
My parents live there. **(correct)**

**Reason:** live అనేది first form of the verb కాబట్టి దానికి ముందు "are" ని వాడకూడదు. ఒకవేళ "are" ని వాడితే "living" అనే ing form of the verb ని వాడాలి.

• ఎంత తరుచుగా సొంత ఊరికి వెళతామో చెప్పడం...

సొంత ఊరికి తరుచుగా వెళ్తున్నామని చెప్పడానికి "I often go to my native place" అని చెప్పొచ్చు. సొంత ఊరికి అరుదుగా వెళ్తున్నామని చెప్పడానికి "I rarely go to my native place" అని చెప్పొచ్చు.

I oftenly go to my native place. **(wrong)**
I often go to my native place. **(correct)**

**Reason:** తరుచుగా అని చెప్పడానికి "often" అనే పదాన్ని వాడాలి. "oftenly" అని చెప్పకూడదు.

• సొంత ఊరు గురించి సంభాషిస్తున్నప్పుడు...

1. May I know which your native place is?
2. Where is it located?
3. How far is it from here?
4. Is it an urban area or a rural area?
5. How is the climate there?
6. What are the sight seeing places there?
7. What is it famous for?
8. Is there a lot of greenery in your native place?
9. Are there many educational institutions located in your native place?
10. What is the major occupation of the people there?
11. How are the people there?
12. Which language do the people there talk?
13. Does your native place have all amenities?
14. Do you have good transport facility to your hometown?
15. How often do you go to your native place?

***-English Academy***

SAKSHI